

TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం



ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :77 బుధవారం 17 జూన్ 2026 వేల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad



## తొలగని అనుమానాలు

- అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం
- అయినా పలు రకాల అనుమానాలు చక్కర్లు
- ఇరాన్‌కు 300 మిలియన్ డాలర్ల పరిహారం అంటూ వార్తలు
- అలాంటిదేమీ లేదని ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్
- అణ్వాయుధాలపై ఖచ్చితమైన ఒప్పందం కోసం పట్టు

న్యూయార్క్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ ఇంకా అనుమానాలు తొలగడం లేదు. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో ఈ మేరకు స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించ నున్నట్లు ట్రంప్ చెప్పారు

2

### వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినియోగం

# పెరగాలి



- సన్నరకం వరి విత్తనాలు సిద్ధం చేయండి
- రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచండి
- వ్యవసాయ వర్సిటీ నోడల్ ఏజెన్సీగా సాంకేతిక సహకారం
- వ్యవసాయరంగంపై ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

2

### ఆర్థిక సంక్షోభంలో కూరుకున్న

# తమిళనాడు

రాష్ట్ర ఆర్థిక భారం రూ.13.18 లక్షల కోట్లకు చేరిక

శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం విజయ్

చెన్నై,జూన్16(హైదరాబాద్ మిర్రర్):



తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమగ్ర శ్వేతపత్రాన్ని మంగళవారంనాడు విడుదల చేసింది. డీఎంకే ప్రభుత్వ హయాంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఖజానా ఖాళీ అయిందని ఆ శ్వేతపత్రంలో పేర్కొంది. రాష్ట్ర మొత్తం ఆర్థిక భారం రూ.13.18 లక్షల కోట్లకు చేరిందని తెలిపింది. ప్రత్యక్ష రుణభారం దాదాపు రూ.10 లక్షల కోట్లుగా పేర్కొంది. ఎంకే స్టాలిన్ సారథ్యంలోని గత డీఎంకే ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్ర రుణ భారం దాదాపు రెట్టింపయిందని, రాష్ట్రంలో పుట్టే ప్రతి చిన్నారిపై రూ.1.28 లక్షల అప్పుభారం పడుతోందని ఆ నివేదిక పేర్కొంది. రాష్ట్ర ఆర్థిక లోటు 78,324 కోట్లుగా నమోదైనట్టు తెలిపింది. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయిలో 22.8 పైసలు అప్పులపై వడ్డీ చెల్లింపులకే పోతోందని శ్వేతపత్రం తెలిపింది. జీఎస్టీ ఆదాయ వృద్ధి కేవలం 5.45 శాతంగా ఉందని, ఆదాయానికి, అప్పులకు పొంతనే ఉండటం లేదని పేర్కొంది.

### తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల

# మా చిత్తశుద్ధి మాకుంది



- తెలంగాణ అభివృద్ధిపై మావరి పాఠాలు అవసరం లేదు
- హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం
- తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు
- అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు.



## అద్భుత నగరంగా అమరావతి నిర్మాణం

- అంతర్జాతీయ మౌలిక వసతులతో తీర్చిదిద్దుతున్నాం
- పీపుల్ ఫస్ట్ మా విధానంలో నాలెడ్జ్ సిటీగా చేస్తున్నాం
- జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల ఏర్పాటు
- క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలు
- లీడర్‌షిప్ ప్లీనరీ-2లో చంద్రబాబు ప్రసంగం

అమరావతి,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

పీపుల్ ఫస్ట్ మా విధానమని... ఈక్విటీ, నేచర్, ఆపర్చునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ మౌలిక వసతులతో, అవకాశాల వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామన్నారు.సింగపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొన్న సీఎం.. లీడర్‌షిప్ ప్లీనరీ-2లో 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్రసంగించారు.

2



## పారదర్శకంగా యూరియా పంపిణీ

- ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇంటినుంచే బుకింగ్
- ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులకు లబ్ధి
- క్యూ లైన్లు కట్టాల్సిన దుస్థితి రాకుండా నిర్ణయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కామారెడ్డి,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ.. క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు.

### ఆర్ అండ్ బిలో కాంట్రాక్టర్లకు

# బకాయిలు



- యాదగిరిగుట్టకు సంబంధించి 350 కోట్లు పెండింగ్
- కాంట్రాక్టర్లతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లతో పనులు చేయించి బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట నిర్మించామని గొప్పలు చెబుతున్నారని, గుట్ట బిల్లులు కూడా రూ.350 కోట్లు బకాయిలు పెట్టారన్నారు. మంగళవారం తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌ను చర్చలకు ఆహ్వానించామని.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విరమించాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్ అండ్ బీలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టిందని.. కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని విమర్శించారు.



- బిజెపికి లబ్ధి చేకూర్చేలా సర్ ప్రక్రియ
- కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం
- బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు

2

# బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం



### అన్నలు లేరని అలుసు తీసుకుంటే

# ఖబర్దార్

- ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు
- సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం
- బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి

2

మొదటిపేజీ తరువాయి

# తొలగని అనుమానాలు

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

అయినా పలు రకాల అనుమానాలు చక్కర్లు

ఇరాన్‌కు 300 మిలియన్ డాలర్ల పరిహారం అంటూ వార్తలు

అలాంటిదేమీ లేదని ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

అణ్వాయుధాలపై ఖచ్చితమైన ఒప్పందం కోసం పట్టు

న్యూయార్క్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ ఇంకా అనుమానాలు తొలగడం లేదు. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ఈ మేరకు స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించ నున్నట్లు ట్రంప్ చెప్పారు. ఇరాన్, అమెరికా మధ్య ఎంవోయూ కుదిరినట్లు వార్తలు వెలుబడుతున్న విషయం తెలిసిందే. జెనీవాలో శుక్రవారం అధికారికంగా రెండు దేశాల మధ్య సంతకాలు జరిగే అవకాశం ఉన్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి రోజు నుంచి స్పష్టంగా ఉన్నారని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండబోదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అణ్వాయుధ సేకరణ కోసం ఇరాన్‌కు అనుమతి ఇవ్వబోమని ఇజ్రాయల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండవద్దు అని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నానని, దీన్ని జీవిత మిషన్‌గా భావించానని అన్నారు. డీల్ కుదిరినా, కుదరకపోయినా, ఇరాన్ వద్ద న్యూక్లియర్ వెపన్ ఉండబోదన్నారు. ఇజ్రాయెల్ ప్రధానిగా తాను ఉన్నంత కాలం ఇలా జరగబోదన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో సంక్షోభానికి తెరపడింది. అయితే, ఈ ఒప్పందం ట్రంప్ యంత్రాంగంలో విభేదాలను బయటపెట్టింది. అణ్వాయుధాలు విడిచిపెట్టాలన్న నిర్ణయానికి ఇరాన్ కట్టుబడి ఉంటుందా అనే విషయంపై కొందరు సీనియర్ అధికారులు అనుమానాలు వ్యక్తంచేసినట్లు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒప్పందం తుది దశకు చేరుకుంటున్న నేపథ్యంలో..ఇరాన్ ఉద్దేశాలపై నిఘావర్గాల అంచనాలు ఆందోళనను రేకెత్తిస్తున్నాయని సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ ట్రంప్‌తో సహా ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఒప్పందం నేపథ్యంలో శుద్ధి చేసిన యురేనియం విషయంలో ఇరాన్ అధికారుల మధ్య చర్చలకు.. వారు మధ్యవర్తులకు చేరవేస్తున్న సమాచారానికి ఎక్కడా పొంతన లేదని తెలుస్తోందన్నారు. అమెరికా డిమాండ్ చేస్తున్నట్లు అణ్వాయుధాలు విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని నిఘా వర్గాలు సూచిస్తున్నాయని తెలిపారు. రాట్‌క్లిఫ్‌తో పాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ లు కూడా అంతర్గత చర్చల్లో ఇదే ఆందోళనను వ్యక్తంచేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌లు మాత్రం ఒప్పందానికి తమ మద్దతు తెలిపారు. కాగా, వైట్‌హౌస్ అధికారి ఒకరు ఈ వార్తలను ఖండించారు. శాంతి ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ భిన్నాభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగిఉండకూడదని, శుద్ధి చేసిన యురేనియంను వారి వద్ద ఉంచుకోకూడదు అన్న కీలక షరతులతో ఈ ఒప్పందం చాలా స్పష్టంగా ఉందన్నారు. ఈ విషయంపై సీఐఏ, విదేశాంగ శాఖ స్పందించేందుకు నిరాకరించాయి.

మొదటిపేజీ తరువాయి

## అద్భుత నగరంగా అమరావతి నిర్మాణం

అంతర్జాతీయ మౌలిక వసతులతో తీర్చిదిద్దుతున్నాం

పీపుల్ ఫస్ట్ మా విధానంలో నాలెడ్జ్ సిటీగా చేస్తున్నాం

జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల ఏర్పాటు

క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలు

లీడర్‌షిప్ ప్లీనరీ-2లో చంద్రబాబు ప్రసంగం

అమరావతి,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

పీపుల్ ఫస్ట్ మా విధానమని... ఈక్విటీ, నేచర్, ఆపర్చునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ మౌలిక వసతులతో, అవకాశాల వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామన్నారు. సింగపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొన్న సీఎం.. లీడర్‌షిప్ ప్లీనరీ-2లో 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్రసంగించారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా చేస్తున్నామని.. జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలను తీసుకువస్తున్నామని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిర్మాణం అవుతోందన్నారు. అమరావతిని సందర్శించి.. సరికొత్త ఆలోచనలతో అవకాశాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 25 ఏళ్ల క్రితం ఐటీ గురించి మాట్లాడానని... ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌తో ఈరోజు తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో ముందున్నారని తెలిపారు. ఇప్పుడు ఏఐ వచ్చిందన్నారు. నాడు సైబరాబాద్‌ను అభివృద్ధి చేశామని... నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయవనరుగా మారిందని చెప్పారు. రాష్ట్ర విభజనతో మరో నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చిందని... అమరావతిని గ్రీన్ ఫీల్డ్ సిటీగా నిర్మిస్తున్నామని వెల్లడించారు. కృష్ణానది, ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని వివరించారు. స్పోర్ట్స్, ఫైనాన్సియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి కాన్సెప్ట్స్ తీసుకున్నామన్నారు. ఒకే ఒక్క పిలుపుతో రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగించారని... వాటిలో కొంత భాగాన్ని అభివృద్ధి చేసి రైతులకు తిరిగి ప్లాట్లు ఇస్తున్నామన్నారు. 21 కి.మీ పొడవునా వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి ఉంటుందని తెలిపారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు రూ.200 కోట్లకు పెరిగిందన్నారు. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందనేందుకు సైబరాబాద్ నిదర్శనమని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## ఆర్ అండ్ బిలో కాంట్రాక్టర్లకు బకాయిలు

బిల్లుల కోసం ఈనెల 18న చలో హైదరాబాద్ కు తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చిందని మంత్రి తెలిపారు. సీఎంతో మాట్లాడి బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చామన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విరమించాలని కోరగా.. ఈరోజు సాయంత్రం వరకు చర్చించుకుని నిర్ణయం చెబుతామని వారు చెప్పారన్నారు. పత్రికల్లో వార్తల కోసం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తమపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బట్టకాల్చి మీద వేస్తే కాలిపోతామని అనుకుంటున్నారని అన్నారు. 'మేం ఎంతకు కాంట్రాక్టులు ఇచ్చామో? చూస్తే హరీశ్ రావు తాను పొరపాటుగా మాట్లాడినట్లు ఒప్పుకుంటారు' అంటూ మంత్రి కోమిటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

## అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్

ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు

సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం

బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి

మంచిర్యాల,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గు బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు తమకు ఉందని ఈ సందర్భంగా కవిత అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. అన్నలు తమ పార్టీలో కూడా ఉన్నారన్నారు. కార్మికులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే.. ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ.. 'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్నలు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవారు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే వెంటాడుతాం అని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినియోగం పెరగాలి

బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్టను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశిరచారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

## పారదర్శకంగా యూరియా పంపిణీ

ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్ద రైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.

మొదటిపేజీ తరువాయి

## బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం

సంగారెడ్డి,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ,

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై బండి ఆగ్రహం

మెట్రోను అడ్డుకునే ఖర్మ కిషన్‌రెడ్డికి లేదని వెల్లడి

కరీంనగర్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మెట్రో విస్తరణను అడ్డుకోవాల్సిన ఖర్మ పట్టలేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. కావాలనే ప్రాజెక్ట్‌పై సిఎం రేవంత్ రెడ్డి పదేపదే అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు. మావోయిస్టులు చివరికి సాధించింది ఏంటని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తుపాకీ గొట్టంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని.. అభం శుభం తెలియని మైనర్లు ప్రాణాలు కోల్పోయారన్నారు. చివరికి మావోయిస్టు సంస్థని నిషేధానికి గురయ్యేలా చేశారని వ్యాఖ్యానించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని మావోయిస్టు అగ్ర నేతలు కూడా గుర్తించారని.. కేంద్రానికి సహకరించి చాలామంది లొంగిపోయారన్నారు. మావోయిస్టులు ఇక లేరని అన్నారు. మావోయిస్టు భావజాలంతో ఏదైనా సాధిద్దాం అనే ఆలోచన ఉన్న వ్యక్తులు ఆ ఆలోచనలను విరమించుకోవాలని సూచించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని రుజువయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఇదిలఉఆవుంటే తెలంగాణలోని అధికార పార్టీ కాంగ్రెస్, ప్రత్యేకించి సీఎం రేవంత్‌రెడ్డి కొంత కాలంగా బీజేపీని లక్ష్యంగా చేసుకుని విమర్శిస్తున్నారు. ప్రత్యేకంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీద విరుచుకు పడుతున్నారు. ఈ క్రమంలో తమ మీద వస్తున్న విమర్శలకు వివరణలు ఇచ్చుకోవడంతోనే కాషాయ నేతలకు పుణ్యకాలం గడిచిపోతోంది. అందుకే ఇక ఎంత మాత్రం ఉపేక్షించకూడదన్న క్లారిటీకి వచ్చి రివర్స్ అటాక్ మొదలు పెట్టిందని సమాచారం. ఇందులో భాగంగానే బండి సంజయ్ ఎదురుదాడికి దిగిటనట్లు తెలుస్తోంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్న తీరు చూస్తే కూడా రేవంత్‌ను ఎదిరిస్తోంది. తన సహజ శైలికి భిన్నంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల మీద హాటు ఘాటు విమర్శలు చేస్తున్నారంటే అది కచ్చితంగా మారిన పార్టీ వైఖరిలో భాగమేనని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి మీద కౌంటర్ ఎటాక్ చేయకపోతే పార్టీ కేడర్‌లోకి కూడా తప్పుడు సంకేతాలు వెళతాయన్న అభిప్రాయం బీజేపీ నేతల్లో ఉంది.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది

తెలంగాణ అభివృద్ధిపై మావద్ద పాఠాలు అవసరం లేదు

హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం

తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు

అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం

రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు.తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. ఎంఎంటీఎస్ ఫేజ్-2కు నాడు కేసీఆర్ సహకరించలేదు. అయినప్పటికీ ప్రధాని చేతులమీదుగా ప్రారంభించాం. తెలంగాణకు రాదనుకున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సాధించాం. రాష్ట్రాల్లో ఏ పార్టీకి చెందిన ప్రభుత్వాలు ఉన్నా అందరికీ కేంద్రం సహకారం అందిస్తోంది. మోదీ ఇస్తుంటే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారనడం దిగజారుడు రాజకీయాలని మండిపడ్డారు. 50 ఏళ్లు వడ్డీ లేకుండా రాష్ట్రానికి ఇటీవల సాస్కీ రుణాలను కేంద్రం మంజూరు చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు ఏడీబీ రుణానికి కేంద్రం ఎన్వోసీ ఇచ్చింది. ఎన్‌సీడీసీ ద్వారా పదేళ్లుగా తెలంగాణకు రూ.లక్ష కోట్లు మంజూరు చేశాం. ధాన్యం కొనుగోళ్లకు రూ.37వేల కోట్లు మంజూరు చేసి.. ఇప్పటికే రూ.34వేల కోట్లు అందించాం అని కిషన్‌రెడ్డి వివరించారు.తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ ఆపాలని తానేందుకు చెబుతానంటూ ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఒక లక్షా 75 వేల కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి మా బాధ్యత' అని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# ముత్తంగిలో త్వరలో అంబేద్కర్ భవనం నిర్మాణం: ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 16:**

ముత్తంగి గ్రామంలో అతి త్వరలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన, ఎంక చెరువు సమీపంలో ప్రతిపాదిత భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. గ్రామ ప్రజల ఆమోదంతో 200 గజాల స్థలంలో అన్ని వసతులతో కూడిన అంబేద్కర్ భవనాన్ని నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలోనే భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ డీఈ రామారావు, మాజీ సర్పంచ్ ఉపేందర్, నాయకులు శ్రీనివాస్, యాదయ్య, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.



# కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు వినియోగించాలి

## ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ లక్ష్మి సూచన

**హత్నూర, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 16:**

గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న స్వచ్ఛమైన తాగునీటినే ప్రజలు వినియోగించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ లక్ష్మి సూచించారు. మండల పరిధిలోని గుండ్ల మాచునూర్ గ్రామంలో హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నాణ్యమైన తాగునీటిని అందించేందుకు కృషి చేస్తోందన్నారు. కుళాయిల ద్వారా సరఫరా చేసే నీరు నాణ్యత పరీక్షలు నిర్వహించిన అనంతరం ప్రజలకు అందజేస్తున్నందున, ఇతర కంపెనీల పేరుతో విక్రయించే నీటి కంటే ఇది మరింత సురక్షితమైనదని తెలిపారు. ప్రజలు స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ శ్రీహరి, ఉపసర్పంచ్ గునుకుంట్ల శంకర్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు జగన్ యాదవ్, సేరి సంతోష్ బాబు, మన్నే అశోక్, ఖైరతాలి తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

## వీరమళ్ల కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 16(హైదరాబాద్ మిర్రర్):**



రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై లక్షల రూపాయల ఫీజుల భారం మోపడం అత్యంత బాధాకరమని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి, బీసీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆశపడుతున్న తరుణంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అనేది ప్రతి విద్యార్థికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని వ్యాపారంగా మార్చి లాభాపేక్షతో వ్యవహరించడం సమాజానికి మంచిది కాదన్నారు. ఇటీవల విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న పోరాటం అభినందనీయమని పేర్కొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజు నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అదనపు ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ఇతర సేవల పేరుతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్న వ్యవహారాలను అరికట్టేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విద్యాసంస్థలను ప్రభుత్వం ఉపేక్షించకూడదన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు పేద విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీసీ యువజన సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని, అవసరమైతే ఉద్యమ కార్యాచరణ కూడా చేపడతామని హెచ్చరించారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొంగేరి కృష్ణ మాదిగ సస్పెన్షన్

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 16:**




ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకుడు కొంగేరి కృష్ణ మాదిగను సంస్థ జిల్లా కమిటీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, క్రమశిక్షణ పాటించకపోవడం, సంస్థ నాయకత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేయడం వంటి కారణాలతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇకపై కొంగేరి కృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్‌తో ఎలాంటి సంబంధం లేదని, సంస్థ తరఫున ఆయన చేసే ప్రకటనలు లేదా కార్యకలాపాలకు ఎమ్మార్పీఎస్ బాధ్యత వహించదని స్పష్టం చేశారు.

# దేప భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్షులు రఘు

**బాలాపూర్ జూన్ 16.(హైదరాబాద్ మిర్రర్): -**

మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ లోని సాయిబాబా నగర్ కాలనీ అధ్యక్షులు గా రఘు నూతనంగా ఎన్నికయిన సందర్భంగా, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, శేఖర్ ముదిరాజ్, అలేటి కిరణ్, పెద్దవూర సైదులు, శ్రవణ్ కురుమ మరియు తదితరులు పాల్గొన్నారు....



# సర్ విషయంలో ఎవరు బాధ్యతరహితంగా ఉండొద్దు

## : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి - ఓటు అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

## అర్హులవి ఒక్క ఓటు కూడా పోకుండా చూడాలి- బిఎల్ఎల శిక్షణ కార్యక్రమం

**మునుగోడు హైదరాబాద్ మిర్రర్:**

మునుగోడులో ఓటు విలువ పెరిగిందని, ఇతర ప్రాంతాలలో ఓటు ఉన్నప్పటికీ మునుగోడు లోనే ఓటు ఉంచుకోవాలనే ఒక బ్రాండ్ క్రియేట్ అయిందని, అభివృద్ధి జరగాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలని మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆ ఓటు హక్కు ఉండేలా క్షేత్రస్థాయిలో బిఎల్‌ఎలు సీరియస్ గా పని చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఈనెల 25 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించే ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై జరిగిన మునుగోడు నియోజకవర్గ వ్యాప్త బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఏ ) ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఏ లు క్షేత్రస్థాయిలో చేయాల్సిన పనులపై పిసిసి సర్ ప్రక్రియపై నియమించిన మాస్టర్ ట్రైనర్ నుమాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియలో పలు అంశాలపై సందేహాలను బిఎల్‌ఎలు మాస్టర్ ట్రైనర్ నూమన్ ని అడుగగా అడిగిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేశారు.. ఈ కార్యక్రమానికి నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఏ ఐ సీసీ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ పాల్గొని మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వన్ మ్యాపింగ్ ఓట్లతో కలుపుకొని మార్పులు చేర్పులు తప్పులు ఉన్న ఓటర్ల సంఖ్య 91 వేల వరకు ఉన్నదని దీనిని బిఎల్‌ఎలు సీరియస్ గా తీసుకొని ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించకుండా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బి ఎల్ ఏ లతోపాటు మున్సిపాలిటీల చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...





# రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా




**నల్గొండ జూన్ 16(హైదరాబాద్ మిర్రర్):**

ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ ద్వారా రేషన్ షాపులలో 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేసి, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారి (డీఎస్ఓ)కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రజల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు, గోధుమలు, సజ్జలు, జొన్నలు, రాగులు, కందిపప్పు, మినపప్పు, శనగపప్పు, కారం పొడి, పసుపు తదితర మొత్తం 14 రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా పరిమిత సరుకులు మాత్రమే అందుతుండటంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది, ప్రతి అర్హులైన కుటుంబానికి నాణ్యమైన సరుకులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షాపులను ప్రజలకు మరింత ఉపయోగకరంగా మార్చేందుకు 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పేద కుటుంబాల జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతోందని, రేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ధర్నాలో మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ప్రయోజనాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి చానాబోయిన నాగమణి, ఎస్కే సుల్తానా, కారంపొడి ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు గోలి వెంకటమ్మ, భవు, రోజ, ఇందిరా, కౌసల్య, ఫాతిమా, సైదమ్మ, భాగ్య, అలివేలు, శశికళ, వెంకటమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాపం మహేష్ గౌడ్...

**హైదరాబాద్, జూన్ 16 హైదరాబాద్ మిర్రర్**

తెలంగాణ కాంగ్రెస్‌లో కొంతకాలంగా అంతర్గతంగా సాగుతున్న లీకుల రాజకీయం ఇప్పుడు పరాకాష్టకు చేరింది. ఏఐసీసీ వేదికగా జరిగిన ఒక అనూహ్య పరిణామం.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కుర్చీకే ఎసరు పెట్టే స్థాయికి చేరడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెను సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా ఎంపిక చేసి బరిలోకి దించిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలే వెన్నుపోటుకు పాల్పడ్డారనే పక్కా ఆధారాలు ఢిల్లీ పెద్దలకు చిక్కాయి. ఈ తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంపై రాహుల్ గాంధీ అత్యంత ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. మీనాక్షి నటరాజన్ అంటే రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకమైన, విలువలతో కూడిన రాజకీయాలు చేసే సీనియర్ నాయకురాలిగా పేరుంది. మధ్యప్రదేశ్‌లో ఆమె నామినేషన్‌ను తిరస్కరించడానికి బేస్‌గా మారిన తెలంగాణ పాత ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను.. ఇక్కడి కాంగ్రెస్ నేతలే స్వయంగా బీజేపీకి లీక్ చేశారనే అంశంపై ఏఐసీసీ ఇప్పటికే ఒక ప్రత్యేక విచారణ కమిటీని రంగంలోకి దించింది. పూర్తిగా కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాల వల్లనే పార్టీ జాతీయ స్థాయిలో ఇంతటి అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని రాహుల్ గాంధీకి ప్రాథమికంగానే ఒక స్పష్టత వచ్చేసింది. తన సొంత ఎంపికపైనే దెబ్బకొట్టిన ఈ అంతర్గత శత్రువులను క్షమించే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా భావిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. ఈ లీకేజీ వ్యవహారం కేవలం ఒక రాజ్యసభ సీటును కోల్పోవడం కాదు, రాహుల్ గాంధీ నాయకత్వానికే విసిరిన సవాల్‌గా ఢిల్లీ పెద్దలు చూస్తున్నారు. అందుకే, బాధ్యులపై చర్యలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌ను రూట్ లెవెల్ నుండి ప్రక్షాళన చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ మొత్తం వ్యవహారంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ పాత్రపై తీవ్రమైన స్క్రుటినీ నడుస్తోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి కూడా రాష్ట్రంలో పార్టీ అంతర్గత సమాచారాన్ని, రహస్యాలను కాపాడటంలో, సొంత నేతలను కంట్రోల్ చేయడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారనే బలమైన అభిప్రాయానికి హైకమాండ్ వచ్చింది. ఫలితంగా, తెలంగాణలో పార్టీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను పక్కన పెట్టి.. గ్రూపులను అణచగల ఒక అత్యంత సీనియర్, పవర్‌ఫుల్ లీడర్‌ను టీపీసీసీ అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ఏఐసీసీ బ్యాక్‌ఎండ్ వర్క్ కూడా ప్రారంభించినట్లు సమాచారం. ఈ ప్రక్షాళన ప్రభావం కేవలం పార్టీ కమిటీలకే పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ పై కూడా తీవ్రంగా పడబోతోంది.

# ఓటు చోరీపై అప్రమత్తంగా ఉండాలి
## : నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 16:**



పటాన్‌చెరు నియోజకవర్గంలో జరుగుతున్న కుట్రపూరిత ఓటు చోరీ ప్రయత్నాలపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, చైర్మన్ ఫయీం, గాలి అనిల్ కుమార్‌లతో కలిసి నీలం మధు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పాటి చౌరస్తాలోని ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో ఈ సదస్సు నిర్వహించారు. టీజీఐఐసీ చైర్మన్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మెదక్ పార్లమెంట్ పరిశీలకుడు ప్రీతం, నియోజకవర్గ పరిశీలకుడు దయాకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రాంతాల్లో పార్టీ సానుభూతిపరుల ఓట్లను అక్రమంగా, కుట్రపూరితంగా తొలగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు సామాన్యుడి ఆయుధమని, అలాంటి ఓటును దొంగిలించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ తొలగింపులను అడ్డుకోవాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఫారం-6 ద్వారా ఓటర్లుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని కార్యకర్తలకు సూచించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమన్వయంగా పనిచేసి ఓటు చోరీకి పాల్పడే వారి ఆట కట్టించాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ ఏజెంట్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీఐ దరఖాస్తులను 30 రోజులలో పరిష్కరించాలి
## రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ గౌడ్

**తుర్కయంజాల్, హైదరాబాద్ మిర్రర్:**

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించాలని, సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు డా, చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షుడు సూర స్రవంతి ఆదేశానుసారం,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులందరూ కలిసి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ను ప్రజావాణి లో కలిసి వారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల నుంచి సమాచారాన్ని పొందడం లో అధికారుల తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అందువలన సమాచార హక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పటిష్టంగా అమలు చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు,అదే విధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో ఆర్టీఐ కి సంబంధించిన అధికారుల వివరాలు, ఫోన్ నంబర్లను తెలిపే బోర్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిందిగా అదనపు కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దీపక్ కులకర్ణి,జనరల్ సెక్రటరీ గుడ్డేటి ప్రవీణ్,గోదాసు రాములు, కందుకూరి రాములు,తోకల మహేందర్,రాము యాదవ్,శ్రవణ్ కుమార్,శేఖర్ గౌడ్,కిషన్,ఎసురి గణేష్,నాగరాజు, కృష్ణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# రవీంద్రభారతిలో తురక కాశ సర్పంచులకు ఘన సన్మానం

**హైదరాబాద్, జూన్ 16(హైదరాబాద్ మిర్రర్ ):**

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన బీసీ ముస్లిం వర్గానికి చెందిన తురక కాశ సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తురక కాశ సమాజానికి చెందిన నూతన సర్పంచులను గుర్తించి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమానికి తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ రహీం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ మాట్లాడుతూ, తురక కాశ సర్పంచులను గుర్తించి వారికి సన్మానం నిర్వహించిన బీసీ టైమ్స్ ప్రతినిధులకు, రిటైర్డ్ డీజీపీ పూర్ణ చందర్ రావు, బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ కు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తురక కాశ సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులు వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.



# ఇది చెరువా లేక డంపింగ్ యార్డా
## వారం రోజులలో గుర్రపు డెక్కను తొలగించాలి.. బిఆర్ఎస్ నాయకులు



**బాలాపూర్ జూన్ 16.(హైదరాబాద్ మిర్రర్): -**

మహేశ్వరం నియోజకవర్గం జి.హెచ్.యం.సి బడంగ్పేట్ సర్కిల్ - 16 జిల్లెలగూడ చందన చెరువును సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా చెరువు చుట్టు ప్రక్కల కాలనీ వాసులు మరియు అక్కడికి వచ్చే మార్నింగ్ వాకర్స్ చేసిన విజ్ఞప్తి మేరకు సందర్శించి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్ళి పరిశీలించి చెరువులో నుండి తీసిన గుర్రపు డెక్కను వాకింగ్ చేసే వాకర్స్ ట్రాక్ పైన గత నెల రోజుల క్రితం నుండి చేపడుతున్న పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా చెరువులో నుండి తీసి పక్కకు పోసి అలానే తరలించకుండా వదిలేయడం జరిగింది ఇది గమనించి అక్కడ ధర్నా చేయడం జరిగింది. అధికారులు అలసత్వంతో, సమన్వయ లోపంతో మొద్దు నిద్ర పోతూ ప్రజల నుండి వసూలు చేస్తున్న అధిక ఇంటి పన్నులను ఎలాంటి జవాబుదారీతనం లేకుండా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందిని ప్రశ్నించగా మాకేం పట్టనట్టుగా అధికారుల తీరు ఉంది అక్కడ జె.సి.బి పైన పనిచేసేటువంటి వారిని ప్రశ్నించగా గత 20రోజుల నుండి ఇక్కడ ఎలాంటి పనులు చేయటం లేదని వారు తెలియజేయడం జరిగింది ఒక వారం రోజులలో ఇక్కడ ఉన్నటువంటి గుర్రపు డెక్కను తొలగించకపోతే చెరువు బయట రోడ్డు పైన బైఠాయించి 1000 మంది వాకర్స్ తో ధర్నా చేయడం జరుగుతుందని అని హెచ్చరించారు అధికారుల మొద్దు నిద్రతోనా లేక ప్రభుత్వ వైఫల్యంతోనో సర్వాంగ సుందరంగా ఉన్న చెరువును డంపింగ్ యార్డ్ లాగా తయారుచేశారు ఈ మీ వైఖరి ఇలానే ఉన్నట్టు ఐతే తరువాత చర్యలు ఇంకా తీవ్ర స్థాయిలో దీన్ని ఉద్యమంలాగ తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ నాయకులు ఆర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్ధాల భరత్,వాకర్స్ మరియు చుట్టు ప్రక్కల కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.లి

# ప్రజల సమస్యల పరిష్కారమే మా బాధ్యత...
## -అభివృద్ధే మా సంకల్పం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ జూన్ 16.(హైదరాబాద్ మిర్రర్): -**

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి సర్కిల్, జిహెచ్ఎంసి 63వ డివిజన్ పరిధిలోని షాహీనగర్, కొత్తపేట్, నబీల్ కాలనీ మరియు కొత్తపేట్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వర్షపు నీరు, డ్రైనేజ్, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం రూ. 2 కోట్ల 25 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తపేట్ నబీల్ కాలనీలో వర్షపు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా దశలవారీగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే అనేక పనులు పూర్తికాగా, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జల్పల్లి సర్కిల్లో ఇప్పటికే వాటర్ లైన్లు, డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు, రోడ్ల అభివృద్ధి పనులకు భారీగా నిధులు వెచ్చించామని, నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా అధికారులతో సమన్వయం చేస్తున్నామని చెప్పారు అదేవిధంగా షాహీనగర్, కొత్తపేట్, నబీల్ కాలనీ, కొత్తపేట్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల పనులను తక్షణమే ప్రారంభించి, సానిటేషన్, డ్రైనేజ్, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారమే మా బాధ్యత అభివృద్ధే మా సంకల్పం గా ముందుకు వెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జల్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్, మరియు డి ఈ, ఏఈ, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు, మరియు స్థానిక మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం.. ప్రాణదానం
## సుమ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
### - 62 మంది రక్తదానం

**మంచిర్యాల, జూన్ 16 (హైదరాబాద్ మిర్రర్):**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా భీమారంలోని సుమ హాస్పిటల్ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకులో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 62 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సుమ హాస్పిటల్ ఫిజిషియన్ డా. మంజు రోస్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్ మాట్లాడుతూ,"ఒక్క యూనిట్ రక్తం పలువురి ప్రాణాలను కాపాడగలదు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి కేసులు,తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అత్యంత అవసరం. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛంద రక్తదానం చేయాలి" అని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు ప్రతి నెలా సుమారు 1,000 యూనిట్ల రక్తం అవసరమవుతుందని,ఈ అవసరాలను తీర్చడంలో స్వచ్ఛంద రక్తదాతల పాత్ర అమూల్యమని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కమిటీ సభ్యుడు వి. మధుసూదన్ రెడ్డి,సుమ హాస్పిటల్‌కు చెందిన సిస్టర్ షాలోమ్ తదితరులు పాల్గొన్నారు."రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి. రక్తదానమే మానవత్వానికి చిరునామా" అని నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.






# నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**హైదరాబాద్, జూన్ 16(హైదరాబాద్ మిర్రర్):**



తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దానికి చైర్మన్‌ను నియమించాలని నాయి బ్రాహ్మణ జన జాగృతి సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 2024 కుల గణన ప్రకారం రాష్ట్రంలోని 133 బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ కుల జనాభా 4,32,998గా ఉండి, మొత్తం జనాభాలో 2.17 శాతం వాటా కలిగి ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు గడిచినా నాయి బ్రాహ్మణులు ఇప్పటికీ సంప్రదాయ కులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న అత్యంత వెనుకబడిన వర్గంగా కొనసాగుతున్నారని తెలిపారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న నాయి బ్రాహ్మణులు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ వివక్ష, అవమానాలను భరిస్తూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి చైర్మన్లను కూడా నియమించినప్పటికీ, నాయి బ్రాహ్మణ కులాన్ని విస్మరించడం అన్యాయమని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణుల కంటే తక్కువ జనాభా కలిగిన కొన్ని కులాలకు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో వివరించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, చైర్మన్‌ను నియమించడం ద్వారా నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలని నాయి బ్రాహ్మణ జన జాగృతి సంస్థ ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ,ప్రవీణ్,శ్రీకాంత్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి: మహేష్ కుమార్ గౌడ్

**సంగారెడ్డి, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 16:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీఎల్ఏల అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, 2002లో నిర్వహించిన సర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియలో మాత్రం కొందరి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ాx= పేరుతో లక్షలాది ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ, తెలంగాణలో అలాంటి పరిస్థితులు రాకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, ఈ నెల 23న ఆందోల్‌లో ఏఐసీసీ నేత మీనాక్షి నటరాజన్‌తో కలిసి మరో అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మతం, దేవుళ్ల పేరుతో ఓట్లు అడగడం కాంగ్రెస్ సంస్కృతి కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఆయన, తెలంగాణకు రావాల్సిన నిధులు, విభజన హామీలు ఇంకా అమలు కాలేదని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి కేంద్రం చేసిన మేలు ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, దీనిని చూసి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తట్టుకోలేక విమర్శలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే గత బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల కల్పన, వైద్య రంగ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించిన మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీ, వైద్య సేవల మెరుగుదల, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మూసాపేట గూడ్స్ షెడ్‌లో అగ్నిప్రమాదం

## 60 వాహనాలు దగ్ధం..భారీగా ఆస్తినష్టం

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

హైదరాబాద్‌లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ ప్రాంతంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ చేసే గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుపోగా, మంటలు భారీగా ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాంలో ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.అదుపులోకి మంటలు.. కాసేపటి తర్వాత మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో 60 ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే 8 నెలల నుంచి ఈ సర్వీస్ సెంటర్ గోదామును యాజమాన్యం మూసివేసింది.

# మునుగోడులో ఓటు విలువ పెరిగింది

# ఓటుకు డిమాండ్ ఉంది


- ఇతర ప్రాంతాలలో ఓటు ఉన్న మునుగోడులో ఓటు ఉంచుకునేలా ఒక ప్రత్యేక బ్రాండ్ క్రియేట్ అయింది
- సర్ విషయంలో ఎవరు కూడా బాధ్యతారహితంగా ఉండొద్దు, అర్హులవి ఒక్క ఓటు కూడా పోకుండా సీరియస్ గా బిఎల్ఏ లు పనిచేయాలి
- ఓటు అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధం
- అభివృద్ధి జరగాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలి మంచి నాయకున్ని ఎన్నుకోవాలి అంటే మీకు ఓటు హక్కు ఉండాలి
- సర్ ప్రక్రియపై బిఎల్ఏ ల శిక్షణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, జూన్ 16(హైదరాబాద్ మిర్రర్):**

మునుగోడు లో ఓటు విలువ పెరిగిందని, ఇతర ప్రాంతాలలో ఓటు ఉన్నప్పటికీ మునుగోడు లోనే ఓటు ఉంచుకోవాలనే ఒక బ్రాండ్ క్రియేట్ అయిందని, అభివృద్ధి జరగాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలని మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆ ఓటు హక్కు ఉండేలా క్షేత్రస్థాయిలో బిఎల్ఏలు సీరియస్ గా పని చేయాలని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఈనెల 25 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించే ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై జరిగిన మునుగోడు నియోజకవర్గ వ్యాప్త బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఏ ) ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో చేయాల్సిన పనులపై పిసిసి సర్ ప్రక్రియపై నియమించిన మాస్టర్ ట్రైనర్ నుమాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు, మ్యాపింగ్ అయిన ఓటర్లు, అన్ మ్యాపింగ్ అయిన ఓటర్లు ఓటు తొలగించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, కొత్తగా ఓటర్ నమోదు చేసుకునే వారికి సూచనలు, ఇతర ప్రాంతాల్లో ఓటు ఉండి ఇక్కడ ఓటు ఉన్నప్పటికీ వారి విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చర్చించారు..ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియలో పలు అంశాలపై సందేహాలను బిఎల్ఏలు మాస్టర్ ట్రైనర్ నూమన్ ని అడుగగా అడిగిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేశారు..ఈ కార్యక్రమానికి నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత అధ్యక్షత వహించగా, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వన్ మ్యాపింగ్ ఓట్లతో కలుపుకొని మార్పులు చేర్పులు తప్పులు ఉన్న ఓటర్ల సంఖ్య 91 వేల వరకు ఉన్నదని దీనిని బిఎల్ఏలు సీరియస్ గా తీసుకొని ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించకుండా పనిచేయాలన్నారు ఎ ఐ సి సి కోఆర్డినేటర్ రుద్ర సంతోష్...ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బి ఎల్ ఏ లతోపాటు మున్సిపాలిటీల చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...







# రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల గుర్తింపు

## జూన్ 23 నుంచి

## దశలవారీగా సంప్రదింపులు: కెకె

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను రాజకీయాలకు అతీతంగా గుర్తిస్తామని అందుకోసం ఏర్పాటైన కమిటీ స్పష్టం చేసింది. మంగళవారం తెలంగాణ అమరవీరుల స్మారక అమరజ్యోతిని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సందర్శించింది. ఈ కమిటీ చైర్మన్ కె. కేశవరావు నేతృత్వంలో ఈ అమరజ్యోతి వేదికగా సమావేశమైంది. జూన్ 23వ తేదీ నుంచి ఉద్యమకారుల గుర్తింపుపై దశలవారీగా సంప్రదింపులు జరుపుతామని కమిటీ వెల్లడించింది. అందుకోసం విద్యార్థి జేఏసీ, కళాకారులు, రచయితలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపింది. అలాగే ప్రజా సంఘాలు, అడ్వకేట్లు, డాక్టర్ల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని కమిటీ పేర్కొంది. 2001-2014 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారితో చర్చలు జరుపుతామని వివరించింది. ఈ ఉద్యమకారుల గుర్తింపుపై విస్తృత స్థాయిలో సూచనల సేకరిస్తామంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో అభిప్రాయాల స్వీకరణ జరపనున్నట్లు పేర్కొంది. ఉద్యమకారుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కమిటీ ప్రకటించింది. ఉద్యమకారుల గుర్తింపు పక్రియను పారదర్శకంగా చేపట్టనున్నట్లు తెలిపింది. తెలంగాణ ఉద్యమ చరిత్రకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించింది. ఈ కమిటీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో పదవుల పంచాయితీ

**హైదరాబాద్, జూన్ 16 హైదరాబాద్ మిర్రర్**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్లలో అసంతృప్తి పెరుగుతుంది. ఇందుకు సీనియర్ నేత షబ్బీర్ ఆలి ఉదాహరణ. ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీని ఇబ్బందులకు గురి చేశాయి. కాంగ్రెస్ పార్టీలో పదవులను డబ్బులు ఇచ్చిన వారికే ఇస్తున్నారని షబ్బీర్ ఆలి తీవ్ర స్థాయిలో విమర్శించారు. కష్టించి పనిచేసిన నేతలకు కాకుండా అప్పటికప్పుడు పార్టీలోకి వచ్చి డబ్బులు ఇచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని షబ్బీర్ ఆలి చేసిన ఆరోపణలు కాంగ్రెస్ పార్టీలో కాక రేపాయి. గత కొంత కాలంగా షబ్బీర్ ఆలి అసంతృప్తితో ఉన్నారు.తనను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని ఆయన భావిస్తున్నారు. పైగా కామారెడ్డి నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా మరొక నేతను ప్రోత్సహించేందుకు సిద్ధమయ్యారని ఆయన భావిస్తున్నారు. గత కొంత కాలం నుంచి షబ్బీర్ ఆలి కి, చంద్రశేఖర్ రెడ్డి మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకంటున్నారు. ఈ ఇద్దరి మధ్య వివాదం నేపథ్యంలోనే షబ్బీర్ ఆలీ ఈ వ్యాఖ్యలు చేశారని ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తుంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పై ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యలపై ఏఐసీసీ కూడా అంతే స్థాయిలో స్పందించింది. షబ్బీర్ ఆలీకి షోకాజ్ నోటీసులు జారీ చేసింది.అయితే షబ్బీర్ ఆలీ మాత్రం ఆ వ్యాఖ్యలకు, తనకు ఏ మాత్రం సంబంధం లేదని చెప్పారు. ఆ ఆడియోలో వినిపిస్తున్న వాయిస్ తనది కాదని అన్నారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు కుట్ర పన్నారంటూ షబ్బీర్ ఆలీ వివరణ ఇచ్చారు. మహేష్ కుమార్ గౌడ్ తో తనకు సుదీర్ఘ కాలం నుంచి తెలుసునని, మంచి మిత్రుడని చెప్పారు. ఆయనపై తాను వ్యతిరేక వ్యాఖ్యలు ఎందుకు చేస్తానని షబ్బీర్ ఆలీ అన్నారు. షోకాజ్ నోటీసులకు అవసరమైన సమాధానాన్ని తాను ఇస్తానని కూడా షబ్బీర్ ఆలీ చెప్పారు. మొత్తం మీద కాంగ్రెస్ లో సీనియర్ నేతలు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకత్వం కూడా పార్టీ కోసం సుదీర్ఘకాలం పనిచేసిన వారిని పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

# కక్ష సాధింపు కేసులకు భయపడేది లేదు..

# చట్టపోరాటంతోనే నిజం గెలుస్తుంది

## క్యాతనపల్లి ఎన్నికల కేసుపై చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్

**మంచిర్యాల,జూన్ 16 (హైదరాబాద్ మిర్రర్)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసు విచారణలో భాగంగా మాజీ ఎమ్మెల్యే,మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కోర్టుకు హాజరయ్యారని చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ తెలిపారు.22 వార్డులున్న క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్-సీపీఐ కూటమి 14 స్థానాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీ పొందినప్పటికీ,అధికార బలంతో మున్సిపాలిటీని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు.ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నాయకులపై కక్షపూరితంగా కేసులు నమోదు చేశారని విమర్శించారు.బాల్క సుమన్ సహా 25 మంది నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారని, అయినప్పటికీ న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసంతో చట్టపరంగా పోరాడుతున్నామని డాక్టర్ రాజా రమేష్ పేర్కొన్నారు.చివరికి హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలు నిర్వహించగా,2026 ఏప్రిల్ 4న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ జి.సంధ్యారాణి చైర్‌పర్సన్‌గా,సీపీఐ కౌన్సిలర్ ఎం.సరిత వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికై క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేసిందన్నారు.ప్రజా తీర్పును వక్రీకరించే ప్రయత్నాలు ఎంత జరిగినా, నిజం మరియు న్యాయం చివరికి గెలుస్తాయని డాక్టర్ రాజా రమేష్ స్పష్టం చేశారు.



# నీట్ పరీక్షపై ఇంతగా హంగామా ఎందుకు?

## బిజెపి మాజీ అధ్యక్షుడు అన్నామలై సూటి ప్రశ్న

**చెన్నై,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

నీట్-యూజీ రీ-ఎగ్జామినేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భారీ భద్రతా ఏర్పాట్లపై తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో రీ-ఎగ్జామ్ నిర్వహించేందుకు అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. అయితే ఒక పరీక్ష నిర్వహణ కోసం అంత పటిష్ఠ భద్రత ఎందుకని అన్నామలై ప్రశ్నించారు.'ఐఏఎఫ్ విమానాలతో కూడిన సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత.. ఏఐ నిఘాతో కూడిన సీసీటీవీల పర్యవేక్షణ.. ప్రవేశానికి ముందు బయోమెట్రిక్, ఫేస్ ఐడీ.. పలు అంచెల తనిఖీలు.. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ..ఇవన్నీ ఎందుకని ప్రశ్నించారు. జూన్ 21న జరగనున్న నీట్ రీటెస్ట్ కోసం విద్యా మంత్రిత్వ శాఖ చేసిన ఏర్పాట్లు' అని ట్వీట్ చేశారు .లీకేజీలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఒక కీలక పరీక్ష సమయంలో యువ విద్యార్థిపై అదనపు భారాన్ని మోపుతాయనే విషయాన్ని మరచిపోతున్నారు. ఇది మన పరీక్షా వ్యవస్థ మొత్తం ఉద్దేశ్యాన్ని, పరీక్ష ఒత్తిడిని తగ్గించాలనే ఎన్ఈపీ 2020 లక్ష్యాన్ని నీరుగారుస్తోంది. కేంద్రం తీసుకున్న ఈ చర్యలు సమస్యను పరిష్కరించకపోగా, మరిన్ని ఇబ్బందులు సృష్టించవచ్చుని అన్నామలై పేర్కొన్నారు.

# యుద్ధమేఘాలు తొలగడంతో ధరలకు మళ్లీ రెక్కలు

## క్రమంగా పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో బంగారానికి మళ్లీ డిమాండ్ పెరుగుతోంది. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం భయాలు తొలగిపోయాయి. దీంతో, వడ్డీ రేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ పెంచే అవకాశాలు తక్కువని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తమ పెట్టుబడులను యూఎస్ ట్రెజరీ బాండ్‌ల నుంచి మరింత లాభదాయకమైన బంగారం వైపు మళ్లిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయని అంటున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,540గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,38,910ల వద్ద కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణలోని ప్రధాన ప్రాంతాల్లో ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో ఉన్నాయి. నిన్న దేశంలో మేలిమి బంగారం ధర ఏకంగా రూ.2,450ల మేర పెరిగిన విషయం తెలిసిందే.

# రష్యాలో కుప్పకూలిన బాంబర్

## శిక్షణ ఇస్తుండగా కూలినట్లు ప్రకటన

మాస్కో,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

రష్యాకు చెందిన బాంబర్ విమానం (టియు-22ఎం3) కూలిపోయింది. సోమవారం సైబీరియాలోని ఇర్కుట్స్ ప్రాంతంలో శిక్షణనిస్తుండగా విమానం కూలిపోయిందని, ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసిందని రక్షణ శాఖ తెలిపింది. నలుగురు సిబ్బంది సురక్షితంగా బయపడ్డారని పేర్కొంది. విమానం కూలిన దృశ్యాలు మీడియాలో వైరల్ గా మారాయి. అంగారా నది సమీపంలోని అటవీ ప్రాంతంలో విమానం కూలిపోతుండగా, దట్టమైన పొగ వెలువడుతున్న దృశ్యాలు కనిపించాయి. రష్యాకు చెందిన టియు-22ఎం3 బాంబర్ విమానం కూలిపోయిన తర్వాత, అందులోని నలుగురు సిబ్బంది బయటకు దూకారని అధికారులు తెలిపారు. విమానంలో ఎటువంటి యుద్ధ సామాగ్రి లేదని, దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. కామెంకా గ్రామానికి సమీపంలో విమానం కూలిపోయిందని ఇర్కుట్స్క్ గవర్నర్ ఇగోర్ కో÷-జబెవ్ ధృవీకరించారు. ప్రమాద స్థలంలో చెలరేగిన మంటలను ఆర్పివేసేందుకు అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. ఇంజన్ వైఫల్యం కారణంగా ఈ ప్రమాదం జరిగి వుండవచ్చని ఆయన వెల్లడించారు. టియు-22ఎం3 అనేది ఒక ఆధునిక వెర్షన్, ఇది ఖఠ-22 క్రూయిజ్ క్షిపణులతో పాటు గాలి నుండి ప్రయోగించే హైపర్‌సోనిక్ కింజాల్ క్షిపణులను కూడా మోయగలదు.

# నీట్ రీ ఎగ్జామ్‌తో అప్రమత్తం

## టెలిగ్రామ్ యాప్‌పై కేంద్రం ఆంక్షలు

న్యూఢిల్లీ,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

నీట్ 2026 రీ-ఎగ్జామినేషన్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు టెలిగ్రామ్ యాప్ యాక్సెస్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఐటీ చట్టం సెక్షన్ 69ం కింద ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జూన్ 22 వరకు భారతదేశంలో టెలిగ్రామ్ యాప్ యాక్సెస్‌పై నియంత్రణ ఉండనుంది. ఈనెల 21న దేశవ్యాప్తంగా నీట్ 2026 రీ-ఎగ్జామ్ నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్ష భద్రతను దృష్టిలో ఉంచుకుని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సిఫార్సు మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అలాగే, టెలిగ్రామ్‌లో ఈనెల 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను పూర్తిగా నిలిపివేయాలని ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష పూర్తయిన తర్వాత పాత టైమ్‌స్టాంప్‌లతో నకిలీ 'పేపర్ లీక్' ఆధారాలు సృష్టిస్తున్న ముఠాలను అడ్డుకోవడానికే మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌పై నిషేధం విధించినట్లు తెలుస్తోంది. పేపర్ లీక్ పేరుతో విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న నకిలీ టెలిగ్రామ్ ఛానళ్లపై ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగాలు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో 8 టెలిగ్రామ్ ఛానళ్లను నడుపుతూ రూ.1.5 కోట్ల మోసాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాను సైబర్ క్రైమ్ బ్రాంచ్ అరెస్ట్ చేసింది. జూన్ 21న జరగనున్న రీ-ఎగ్జామ్‌కు ముందు ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలపై ఎన్‌టిఎ స్పందించింది. అవన్నీ తప్పుడు ప్రచారాలేనని స్పష్టం చేస్తూ, విద్యార్థులు అధికారిక సమాచారం కోసం వెబ్‌సైట్ ను మాత్రమే అనుసరించాలని సూచించింది. ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని కేంద్ర ప్రభుత్వం కోరింది.

# ఒడిషాలో ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు ట్రక్కులు ఢీకొని ఇద్దరు డ్రైవర్ల సజీవ దహనం

భువనేశ్వర్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

ఒడిశాలో దారుణం జరిగింది. రెండు ట్రక్కులు ఢీకొన్న ఘటనలో వాటిలోని ఇద్దరు డ్రైవర్లు సజీవ దహనమయ్యారు. ఈ ఘటన మంగళవారం ఉదయం ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లా, భస్మా పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైంత్రా వద్ద, పదో నెంబర్ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైవేపై ఝూర్సుగూడ కారణంగా అదుపుతప్పింది. వేగాన్ని డ్రైవర్ నియంత్రించలేకపోవడంతో డివైడర్‌ను దాటిన ట్రక్కు ఒకవైపు నుంచి మరోవైపు రోడ్డు మీదికి వెళ్లిపోయింది. దీంతో అటువైపు నుంచి వస్తున్న ట్రక్కును ఢీకొంది. ఇలా రెండు ట్రక్కులు ఢీకొనడంతో వెంటనే మంటలు చెలరేగాయి. అవి పెద్ద ఎత్తున వ్యాపించి, పూర్తిగా అంటుకున్నాయి. ఈ ఘటనలో రెండు ట్రక్కుల్లోని డ్రైవర్లు మంటల్లో సజీవదహనమయ్యారు. వాహనాలు ఢీకొన్న సమయంలో డీజిల్ ట్యాంకర్ పగలడం వల్ల ఒక్కసారిగా మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. రెండు ట్రక్కులకు పూర్తిగా మంటలు అంటుకున్నాయి. డ్రైవర్లు బయటపడే అవకాశమే లేకపోయింది. ఇది గమనించిన ఇతర వాహనదారులు వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బందికి సమాచారం అందించారు.వారు వచ్చి మంటలను ఆర్పేశారు. కానీ, ఆలోపే ట్రక్కుల్లో ఇద్దరు డ్రైవర్లు కాలిపోయి మరణించారు. మంటల తీవ్రత కారణంగా డ్రైవర్ల మృతదేహాలు తీవ్రంగా కాలిపోయాయి. ఇంకా డ్రైవర్లను గుర్తించాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ముస్సోరిలో విశాఖకు చెందిన టెక్కీ మృతి

## భర్తతో కలసి విహార యాత్రకు వెళ్లిన రాధాగాయత్రి

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

న్యూఢిల్లీ,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న 27 ఏళ్ల రాధా గాయత్రి ముస్సోరీలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన ఘటన కలకలం రేపుతోంది. భర్తతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ఆమె ముస్సోరీలోని హోమ్‌స్టే గదిలో విగతజీవిగా మారారు. మృతురాలిని పి. రాధా గాయత్రిగా గుర్తించారు. ఆమె భర్త సౌమ్య శ్రీచరణ్‌తో కలిసి సెలవులు గడిపేందుకు ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీకి వెళ్లారు. రాధా గాయత్రి, శ్రీ చరణ్ ఇద్దరూ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చెందిన వారు. వీరికి 2025 నవంబర్ 8న వివాహం జరిగింది. గాయత్రి ఢిల్లీలో నివసిస్తూ గురుగ్రామ్‌లోని ఒక ఐటీ సంస్థలో పనిచేస్తున్నారు. ఆమె భర్త శ్రీచరణ్ పుణెలో ఐటీ సంస్థలో పని చేస్తున్నారు. వీరిద్దరూ జూన్ 14 రాత్రి ముస్సోరీలోని కియానా హోమ్‌స్టేకు చేరుకున్నారు. భర్త చెప్పిన వివరాల ప్రకారం.. వారిద్దరూ ఆ రాత్రి మద్యం సేవించి, తెల్లవారుజామున 3:30 గంటలకు నిద్రపోయారు. శ్రీచరణ్ ఉదయం నిద్రలేచి చూసేసరికి.. గాయత్రి నగ్నంగా, స్పృహ లేకుండా, నేలపై పడి ఉంది. ఆమె ముక్కు నుంచి రక్తం కారుతోంది. హోమ్‌స్టే సిబ్బంది ముస్సోరీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 అంబులెన్స్‌తో కలిసి ఆ ప్రదేశానికి చేరుకున్నారు. అంబులెన్స్ సిబ్బంది ఆమెను పరీక్షించి, మరణించినట్లు ధ్రువీకరించారు. గాయత్రి మృతదేహం నేలపై బట్టలు లేకుండా పడి ఉందని, పరుపుపై రక్తపు మరకలు కనిపించాయని, గదిలో రెండు ఖాళీ మద్యం సీసాలు, ఆహార పదార్థాలు లభ్యమయ్యాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం డెహ్రాడూన్‌లోని కరోనేషన్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ట్రంప్‌తో ప్రధాని మోడీ కరచాలనం

## జీ7 సదస్సులో ఆత్మయీాయ పలకరింపు

ప్యారిస్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలుసుకున్నారు. దాదాపు 16 నెలల తర్వాత ప్రత్యక్షంగా కలుసుకున్న వీరిద్దరూ ఆత్మీయంగా పలకరించుకోవడం అంతర్జాతీయ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీ7 సదస్సు ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ, ట్రంప్ ఒకరితో ఒకరు కరచాలనం చేసుకుని కాసేపు మాట్లాడుకున్నారు. గతేడాది ఫిబ్రవరి తర్వాత వీరిద్దరూ కలుసుకోవడం ఇదే మొదటిసారి. సదస్సులో వీరిద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు. బుధవారం ఈ ఇరువురు నేతలు సమావేశం కాబోతున్నారు. భారత్-అమెరికా సంబంధాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, భద్రతా అంశాలు, ప్రాంతీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించబోతున్నట్టు సమాచారం.జీ7 సదస్సుకు హాజరైన మోదీ ప్రపంచ నాయకులతో వరుసగా సమావేశాలు నిర్వహించనున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ, బ్రిటన్ పీఎం కీర్ స్టార్మర్, యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌లతో పలు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.

# ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్

## నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్

## రేపటి భవిష్యత్ కోసం నా మానసపుత్రిక అంటూ సిఎం ట్వీట్

హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):



రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ స్కూల్‌ను బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో తన ఎక్స్ ఖాతా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ' 'భారతదేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది'.. అన్నది ఇకపై ఒక నినాదం మాత్రమే కాదు.. కళ్ల ముందు కనిపించే నిజం. ఆ నిజానికి సాక్ష్యం ఆరుట్లలోని 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'. మేధావుల సలహాలు, విజ్ఞుల సూచనలతో తెలంగాణ విద్యా వ్యవస్థ చరిత్రను విప్లవాత్మక సంస్కరణలతో తిరిగి రాయాలన్న నా సంకల్పానికి రూపం 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' అని పేర్కొన్నారు. చరిత్ర పుటల్లో కలిసిపోతున్న సర్కారు బడి ప్రజా పాలనలో నేడు మళ్లీ పూర్వ వైభవాన్ని మించిన వైభవంతో, సకల సౌకర్యాలతో, ఆధునిక వసతులతో, పిల్లల మేధో వికాస్ క్షేత్రంగా నిలవబోతోంది. తెలంగాణ బిడ్డల పాలిట సరస్వతీ కటాక్ష ఆలయంగా రూపుదిద్దుకున్నది. ఆకలి తీర్చి, అక్షరాలు నేర్పి, ఆటను ప్రోత్సహించి పిల్లల్లో మనోవికాసం వికసించేలా, మట్టిలో మాణిక్యాలను తీర్చి దిద్దే సకల హంగులతో రూపుదిద్దుకున్న నా మానస పుత్రిక ఈ పాఠశాల. 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'కు రూపం ఇచ్చే కార్యంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. విద్యార్థులకు అభినందనలు. ఆరుట్లలో ఆవిష్కృతమవుతున్న నేటి ఈ 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఆరంభం మాత్రమే. తెలంగాణ వ్యాప్తంగా భవిష్యత్‌లో వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నెలకొల్పడం తదుపరి మా కర్తవ్యం' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# చిన్న కాంట్రాక్టర్లకు 'ప్రజా ప్రభుత్వం' అండ

## దశలవారీగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ

## 18న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం

హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు. పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హామీతో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమూర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి.ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాలకు నేడు ఆర్థిక సాయం

హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యం బారిన పడిన/ప్రమాదాలకు గురైన జర్నలిస్టులకు బుధవారం ఆర్థిక సహాయం అందించనున్నారు. బుధవారం ఉదయం 10:45 గంటలకు నాంపల్లి తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిధిగా హజరై చెక్కులను అందజేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పాల్గొంటున్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

# యూరియా యాప్ ఎత్తేయాలంటూ రైతుల ఆందోళన

నిజామాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మోర్తాడ్ సొసైటీ పరిధిలోని ఆరు గ్రామాల రైతులు మంగళవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యాప్ విధానం వల్ల యూరియా సరైన సమయానికి అందడం లేదని యాప్ వాడడం తెలియక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో ఏర్పడుతున్నాయని, కావున యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ రైతుకు అవసరం ఉందని యూరియా సంచులను పాత పద్ధతిలో అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నిజామాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

విత్తనాలు ఎరువులు ఎమ్మార్పీ కన్నా అధిక ధరలు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు చట్టం పరమైన చర్యలు తీసుకుంటామని ఏవో కిషన్ హెచ్చరించారు. ఈ మేరకు విత్తనాలు, ఎరువుల దుకాణాల యజమానులకు హెచ్చరిక చేశారు. పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని పలు విత్తనాలు ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. దుకాణదారులు విత్తనాలు ఎరువుల వివరాలను ప్రతిరోజు తప్పకుండా రికార్డులో నమోదు చేయాలన్నారు. రైతులకు ఒరిజినల్ రసీదు ఇవ్వాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తయారీ గడువు తేదీ, సీల్, లాట్ నంబర్లు కలిగి ఉన్న విత్తనాలను కొనుగోలు చేయని రైతులకు సూచించారు.

# బ్యాంకు రుణాలు కావాలంటే లంచం

హైదరాబాద్, జూన్ 16 హైదరాబాద్ మిర్రర్

రాజేంద్రనగర్ సర్కిల్‌లో పొదుపు సంఘాల మహిళలకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయడంలో భారీ అవినీతి జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కుటుంబ అవసరాలు లేదా స్వయం ఉపాధి కోసం రుణాలు కోరిన మహిళలను అధికారులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుతూ, లంచాలు అడుగుతున్నారని సమాచారం.దీనిపై సర్కిల్‌లోని పలు సంఘాల మహిళలు తిరుగుబాటు చేసి, అధికారుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకులకు లేఖలు రాశారు. విషయం విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లడంతో జరిగిన విచారణలో దిగ్భ్రాంతికరమైన నిజాలు బయటపడ్డాయి. రాజేంద్రనగర్ సర్కిల్‌లో 1,400 మంది మహిళలకు మంజూరైన రూ. 4.5 కోట్ల రుణం నుంచి రూ. 4.5 లక్షలు లంచాలకే ఖర్చయ్యాయని ఆధారాలు సేకరించారు.ప్రతి రూ. లక్ష రుణానికి రూ. 1,000 కమీషన్ వసూలు చేస్తున్నట్లు విజయేందర్, లక్ష్మణ్, జె. ఉపేందర్, పి. విజయ్‌కుమార్ వంటి కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవోలు) విచారణలో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. వీరు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా కూడా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలు సేకరించారు.

# గచ్చిబౌలి స్టేడియంలో రగ్బీ ప్రీమియర్ లీగ్

## లాంఛనంగా ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):

హెచ్.ఎస్. బి.సి రగ్బీ ప్రీమియర్ లీగ్ ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలోని ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రగ్బీ ఆట కోసం ఇక్కడికి విచ్చేసిన ఆటగాళ్లకు, కోచ్‌లకు, అధికారులకు, ఫ్రాంచైజీ యజమానులకు, భాగస్వాములకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. రగ్బీ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించడానికి జి.ఎమ్.ఆర్ స్పోర్ట్స్ హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. 6 పురుషుల జట్లతో పాటు 4 మహిళల జట్లు ఈ ఈ లీగ్ లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు . ఇది రగ్బీ ఆటకే కాకుండా భారతదేశంలో మహిళా క్రీడల అభివృద్ధికి కూడా ఒక ముఖ్యమైన ముందడుగని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని సాకారం చేయడానికి కలిసి పనిచేసిన జి.ఎమ్.ఆర్ స్పోర్ట్స్, రాహుల్ బోస్, రగ్బీ ఇండియా, ఫ్రాంచైజీ యజమానులు, స్పాన్సర్లు, బ్రాడ్‌కాస్టర్లు,భాగస్వాములందరికీ మంత్రి విషెస్ తెలియజేశారు. క్రీడలను ప్రోత్సహించే, యువ అ÷-లథెట్లకు స్ఫూర్తినిచ్చే భారతదేశ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే ప్రతి ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# ఆదాయానికి మించిన ఆస్తులు

## ల్యాండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఎసిబి సోదాలు

### భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఎసిబి అధికారులు మంగళవారం ఉదయం నుంచి విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరంలోని నరహరి నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన ఆఫీసులు, బంధువులు, అత్యంత ఆప్తుల ఇళ్లలో ఎసిబి బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని దాదాపు 10 విభిన్న ప్రాంతాలలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. నరహరి తన అధికారిక ఆదాయానికి మించి భారీగా అక్రమ ఆస్తులను కూడబెట్టారనే ఆరోపణలపై ఎసిబి ఈ చర్యలు చేపట్టింది. ఈ తనిఖీల్లో కీలకమైన భూమి పత్రాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, నగదు, బంగారు ఆభరణాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ దాడులు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాలు ముగిసిన తర్వాత పట్టుబడిన అక్రమ ఆస్తుల పూర్తి వివరాలను, వాటి మార్కెట్ విలువను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. చార్మినార్‌తో సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. సోదాల్లో భాగంగా భారీగా అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. ల్యాండ్ డాక్యుమెంట్‌లు, బంగారు ఆభరణాలతో పాటు రూ.1.10 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. నరహరితో పాటు ఆయన తమ్ముడి నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి. తమ్ముడి ఇంట్లోనూ భారీగా ఆస్తులను అధికారులు గుర్తించారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలపై అన్నదమ్ముల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్‌లో మల్టీ జోన్ 2 డిప్యూటీ డైరెక్టర్‌గా నరహరి కీలక విధులు నిర్వహిస్తున్నారు. భూమి సర్వే, సరిహద్దు వివాదాల పరిష్కారం, భూమి స్వాధీనం వంటి కీలక ఉద్యోగ బాధ్యతలను ఆయన నిర్వర్తిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాకి ఏడీగా కొంకరి నరహరి పనిచేశారు. దీంతో ఆ సమయంలో కూడా భారీగా అక్రమాలకు పాల్పడినట్టు ఏసీబీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఈగిల్ ఫోర్స్ దాడులు

## - గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా

## - 19మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## - 14మందికి గంజాయి పాజిటివ్‌గా గుర్తింపు

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగంపై భారీగా ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో మంగళవారం ఈగల్ ఫోర్స్ పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ ఫోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతాన్ని ఒక ముఠా కేంద్రంగా తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమలోని పలువురికి వీటిని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతో పాటు గోవాలో ఉన్నట్లు విచారణలో బహిర్గతమైందని ఈగల్ టీం తెలిపింది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది.

# యూరియా యాప్ తొలగించాల్సిందే

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ఆందోళన

**నిజామాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

యూరియా యాప్ తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో యూరియా యాప్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆయన మంగళవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 'యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే యూరియా యాప్ తెచ్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేసే ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో రైతులకు ఎరువులు సకాలంలో పథకాలు అందించడంతోపాటు రైతు సంక్షేమం కోరిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఆకుల తిరుమల, లక్ష్మి, నరసయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులపై పెరుగుతున్న అఘాయిత్యాలు

## తెలంగాణలో 16శాతం ఫోక్సో కేసులు నమోదు

### ఆందోళన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

రాష్ట్రంలో చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగాయి. ఆడ పిల్లల్ని కనాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో ఉందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ..మోదీ భేటీ బచావో భేటీ పడావో అంటారు. కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి తెలంగాణలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర హోం మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఫోక్సో కేసులు దేశంలో 6 శాతం నమోదు అయితే ఒక్క తెలంగాణలో 16శాతం ఫోక్సో కేసులు నమోదు అయ్యాయని విమర్శించారు. తెలంగాణలో క్రైమ్ రేట్ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలపై ఇప్పటి వరకు సమీక్ష చేయలదని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ చిన్నారిపై దాడి చేస్తే పోలీసు వాళ్లు సెటిల్ మెంట్ చేశారు. తెలంగాణలో మహిళలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం అంటున్నారు. ముందు తెలంగాణలో చిన్నారులను కాపాడండి. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న దాడులు సోనియాగాంధీ, ప్రియాంక గాంధీకి తెలియవా అని ప్రశ్నించారు. బండి భగీరథ్ కేసు విషయంలో తొలుత వీక్ సెక్షన్లు పెట్టారు. రాష్ట్రంలో మహిళలు రోడ్డు ఎక్కితే అప్పుడు సెక్షన్లు మార్చారని గుర్తు చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలపై పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మహిళలకు ధైర్యం ఉండేదన్నారు.

# టూవీలర్ చోరీ ముఠా అరెస్ట్

## ముగ్గురు దొంగలను పట్టుకున్న పోలీసులు

**నల్లగొండ,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

మిర్యాలగూడ పట్టణంలో పలు చోట్ల ద్విచక్ర వాహనాలు చోరికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ సోమనర్సయ్య తెలిపారు. మంగళవారం టూ టౌన్ పోలీస్ట్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణ పోలీసులు హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి డాక్యుమెంట్లు చూపించాలని అడగగా వారు ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితులు మద్యం సేవించడం, గుట్కా వినియోగించడం, పేకాట ఆడడం వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడి డబ్బులు సంపాదించాలన్న ఉద్ధేశ్యంతో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిళ్లను చోరి చేసినట్లు ఒప్పుకున్నారు. నిందితులను నల్లగొండ పట్టణ అర్జాలబావికి చెందిన కొంగరి నవీన్‌కుమార్, పాలకీడు మండలం గుడుగుంట్లపాలెంకు చెందిన సోమిరెడ్డి సైదిరెడ్డి, దామరచర్ల మండలం వాడపల్లికి చెందిన కె.సుమలతగా గుర్తించారు. పాత ద్విచక్ర వాహనాలను దొంగలించి దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న సుమలత పాత ఇనుప సామాను దుకాణంలో విక్రయించినట్లు తెలిపారు. ఆమె మోటార్ సైకిళ్లను రూ.2,500 నుండి రూ.3 వేలకు తక్కువ ధరకు కొనుగోలు చేసి విడి భాగాలుగా విభజించి విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. చోరీ వాహనాల స్పేర్ పార్ట్స్ విక్రయించగా వచ్చిన రూ.1.38 లక్షల నగదును సుమలత నుండి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిందితుల నుండి రెండు మోటార్ సైకిళ్లు, రూ.1.38 లక్షల నగదును స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. ముగ్గురు నిందితులను కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిరిసిల్ల,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషాకు వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, 60 ఏళ్లు నిండిన కార్మికులకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు కోరారు. అలాగే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. జూన్ 18, 19 తేదీల్లో మున్సిపల్ కార్యాలయాల ముందు, జూన్ 22న కలెక్టర్ కార్యాలయం వద్ద, జూన్ 30న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు కోడం రమణ, కాసర్ల శంకర్,లు పిలుపునిచ్చారు.

# గాలివానకు కూలిన ఇళ్లకు పరిహారం చెల్లించాలి

## కలెక్టర్‌కు విన్నవించిన

## సౌరసంక్షేమ సమితి

**సిరిసిల్ల,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

సిరిసిల్ల పట్టణంలో ఇటీవల గాలివానలు, భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ వర్షాలకు ఇండ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న అనేక మంది బాధితులకు ఇప్పటికీ ఆర్థిక సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో కాకపోయినా, కనీసం తక్షణ సహాయంగా ఇవ్వాల్సిన మొత్తాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల తహసీల్దార్ కార్యాలయంలో ఇండ్లు కూలిన బాధితుల దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిశీలించి అర్హులైన వారికి నష్టపరిహారం విడుదల చేయాలని కోరారు. అలాగే సిరిసిల్ల తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ భాస్కర్ రెడ్డిని బదిలీ చేయాలని కూడా కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు. ఆయన చాలా కాలంగా సిరిసిల్లలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం బదిలీల సమయం కావడంతో ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కుసుమ గణెలిష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 19నుంచి ఉజ్జయినీ మహంకాళి బోనాలు

## ఆహ్వాన పత్రికను

## మంత్రి పొన్నంకు అందచేత

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఆషాఢ బోనాల జాతర మహోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ ఏడాది నిర్వహించబోయే వార్షిక బోనాల జాతర కార్యక్రమాల అధికారిక షెడ్యూల్ వివరాలను ఆలయ చైర్మన్, అర్చక బృందం కలిసి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి అందజేశారు. జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లపై చర్చించేందుకు ఈ వివరాలను మంత్రికి సమర్పించారు. ఆలయ దేవస్థానం ప్రకటించిన అధికారిక షెడ్యూల్ ప్రకారం.. జూలై 19వ తేదీ ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు అమ్మవారి ఘటోత్సవం కార్యక్రమంతో ఈ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం, జాతరలో అత్యంత కీలకమైన ప్రధాన బోనాల ఉత్సవాన్ని ఆగస్టు 2వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటల నుంచే ప్రారంభించనున్నారు. ఆ రోజంతా లక్షలాది మంది మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు. జాతర మరుసటి రోజైన ఆగస్టు 3వ తేదీ సోమవారం ఉదయం 8:30 గంటలకు భవిష్యవాణిని వినిపించే ప్రసిద్ధ రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఉదయం 10:30 గంటల సమయంలో అత్యంత కోలాహలంగా అమ్మవారి గజవాహన ఊరేగింపు మహోత్సవాన్ని నిర్వహించనున్నారు.

# అవినీతి అనకొండ నరహరి

## భారీగా ఆస్తులు గుర్తించిన

## ఎసిబి-ఇంట్లో రూ.1.54కోట్ల నగదు స్వాధీనం

**హైదరాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిని ఏసీబీ అరెస్ట్ చేసింది. నరహరి ఇంటితో పాటు మరో 9 చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఈ సోదాల్లో భారీగా అక్రమాస్తులను గుర్తించినట్లు తెలిపారు. నరహరి ఇంట్లో రూ.1.54కోట్ల నగదు, రూ.5.04 కోట్ల విలువ చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంకు ఖాతాలో రూ.2.29 కోట్లు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. 1.3 కిలోల బంగారం, 8 కిలోల వెండి ఆభరణాలు, భార్య పేరున రెండు బ్యాంకు లాకర్లు, కారు ఉన్నట్లు అధికారులు తేల్చారు. రంగారెడ్డి జిల్లాల్లో 5 ఓపెన్ ఎ÷-లాట్లు, మహేశ్వరంలో 1.24 ఎకరాల వ్యవసాయ భూమి, పుప్పాలగూడలో ఓ అపార్ట్‌మెంట్ ఉన్నట్లు గుర్తించారు. నార్సింగిలోని అపార్ట్‌మెంట్‌లో రెండు ఎ÷-లాట్లు, రాజేంద్రనగర్‌లో మరో ఎ÷-లాట్, గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో జీప్లస్ 3 భవనం, ఛత్రినాకలో మూడంతస్తుల భవనం ఉన్నట్లు ఏసీబీ తేల్చింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.13.05 కోట్లు అని.. బహిరంగ మార్కెట్‌లో రూ.150 కోట్లకు పైనే ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# మా భూములు మాకివ్వండి

## - సిసిఐ ముందు భూ నిర్వాసితుల డిమాండ్

## - సిసిఐ స్క్రాప్ కింద అమ్మడం దారుణమని విమర్శ

## - సిసిఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన

**ఆదిలాబాద్,జూన్16(హైదరాబాద్ మిర్రర్):**

ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన కమిటీ మరోమారు ఆందోళనకు దిగింది. సంస్థను పునరుద్దరించలేకపోతే మా భూములు మాకివ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. దీనిపై స్థానిక బిజెపి ఎమ్మెల్యే, ఎంపిలు సమాధానం చెప్పాలన్నారు. అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ పునఃప్రారంభ విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో 'హలో యువత చలో సీసీఐ పరిశ్రమ'కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం సీసీఐ పరిశ్రమ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమలో స్క్రాప్‌గా మార్చిన ప్రాంతాలను జోగు రామన్న, సీసీఐ సాధన కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కళ్లముందే యువత ఆశలు చెదిరిపోతుంటే అండగా నిలవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వలాభాల కోసం పరిశ్రమను తుక్కుగా మారుస్తున్నాయని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా పరిశ్రమలు లేని వెనుకబడిన జిల్లాగా ఉందని, సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే వేలాది మంది యువతీ యువకులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కేంద్ర నాయకులు బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్క్రాప్ టెండర్ల వ్యవహారంపై తాము ప్రశ్నించినప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతుండగా, వందేళ్లకు సరిపడా ముడి సరుకు ఉన్నప్పటికీ పరిశ్రమ పునఃప్రారంభానికి ఒత్తిడి తేవడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఆదిలాబాద్ ప్రజలు దీనిపై గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు.సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇదిలావుంటే మా భూములు మాకివ్వాలని సిసిఐకి భూముల ఇచ్చిన వారు డిమాండ్ చేశారు. పరిశ్రమను మూతేసినందున భూములను అప్పగించాలని ఆందోళన కారులు కోరారు. ఈ కార్యక్రమంలో దర్శనాల మల్లేష్ సీసీఐ సాధన కమిటీ కన్వీనర్, విజ్జగిరి నారాయణ కో కన్వీనర్, కొండ రమేష్, భూ నిర్వాసితులు,మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు.





# కల్కి సీక్వెల్‌లో ఆలియా భట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.








## 19న రానున్న మా ఇంటి బంగారం

'మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకులు దేవా కట్టా, డీకే, రాహుల్ రవీంద్రన్, నిర్మాతలు డి.సురేశ్‌బాబు, వై రవిశంకర్, స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నటి సమంత మాట్లాడుతూ.. 'ఈ సినిమాతో కచ్చితంగా ఒకొక్కర్ని ప్రేమతో కొడతా. దీన్ని మేమంతా చాలా ప్రేమతో చేశాం. ఇప్పటి వరకు నటిగా నా కెరీర్ చాలా సాఫీగా సాగిపోయింది. కానీ, నటిగా, నిర్మాతగా ఉండటంలో ఉన్న కష్టమేంటన్నది నాలుగైదు రోజులుగా అర్థమవుతోంది. సమష్టి కృషి వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. ఈ సినిమాలో నేను చాలా సహజంగా నటించానంటే దానికి ప్రధాన కారణం దీంట్లో ఉన్న సంభాషణలే. ఇందులో నేను చీరల్లో ÷ట్లు చేశాను. చాలా కష్టంగా అనిపించింది. దీంట్లో యాక్షన్ సన్నివేశాలన్నీ అలరిస్తాయి. ఈ సినిమాలో ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారు' అన్నారు.'నా జీవితంలో ఈ సినిమాకి పడినంత కష్టం ఏ చిత్రానికి పడలేదు. సమష్టి కృషితో దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. సమంత, రాజ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని నమ్ముతున్నా. ఈ నెల 19న మీకు నచ్చిన సామ్‌ని పది రెట్లు గొప్పగా తెరపై చూస్తారు' అన్నారు దర్శకురాలు నందినీ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిన్మయి, దిగంత్, ఆనంద్, హిమాంక్, శ్రీలక్ష్మి, గవిరెడ్డి, పొనీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంభర విడుదల తేదీపై సందిగ్ధత

### అధికారికంగా ప్రకటించని మేకర్స్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్‌పై కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలు గానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది. దసరా సీజన్‌కు భారీ చిత్రాలకు మంచి మార్కెట్ ఉండటంతో ఈ పండుగను లక్ష్యంగా పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది.దీనికి ప్రధాన కారణం రాబోయే నెలల్లో టాలీవుడ్‌లో భారీ చిత్రాలు క్యూ కడుతుండడం. డిసెంబర్ నుంచి వరుస స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అలాగే 2027 సంక్రాంతి, సమ్మర్ సీజన్లు కూడా ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులతో బుక్ అయ్యాయి. దీంతో 'విశ్వంభర'కు సరైన విడుదల తేదీ ఎంపిక చేయడం మేకర్స్‌కు సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కొడుకును హీరోగా పరిచయం చేయనున్న ధనుష్.. క్రేజీ ప్రాజెక్ట్‌కు రంగం సిద్ధం!



తమిళ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం మోస్ట్ బిజీయెస్ట్ యాక్టర్‌గా నటిస్తూనే, మరోవైపు వైవిధ్యమైన సినిమాలకు దర్శకత్వం వహిస్తూ విలక్షణ డైరెక్టర్‌గానూ రాణిస్తున్నారు. అయితే, ధనుష్ త్వరలోనే ఓ సరికొత్త సాహసానికి తెరలేపబోతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.తన పెద్ద కుమారుడు యాత్రను వెండితెరకు హీరోగా పరిచయం చేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ధనుష్ స్వయంగా డైరెక్ట్ చేయనుండటం విశేషం. 'ఆర్‌టెక్ స్టూడియోస్', ధనుష్ సొంత నిర్మాణ సంస్థ 'వుండర్‌బార్ ఫిల్మ్స్' సంయుక్తంగా ఈ క్రేజీ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం యాత్ర యాక్టింగ్, డ్యాన్స్‌లో శిక్షణ తీసుకుంటుండగా, త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి ఒక ప్రత్యేక టెస్ట్ షూట్ నిర్వహించబోతున్నారు. ధనుష్ తన ప్రస్తుత ప్రాజెక్టులను పూర్తి చేసిన వెంటనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందించబోతుండగా, వేల్‌రాజ్ సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వహించబోతున్నాడు. తండ్రి దర్శకత్వంలో కొడుకు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతుండటంతో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## వారణాసి బిజీలో మహేశ్‌బాబు

### సందీప్ వంగాతో మూవీపై అప్పడే క్లారిటీ

సూపర్ స్టార్ మహేశ్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన 'స్పిరిట్', 'యానిమల్ పార్క్' ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన కాదు. గతంలో ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేశ్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మహేశ్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందో లేదో చూడాలి.



## సూర్యతో నెల్సన్ మూవీకి ప్లాన్

నటుడు సూర్య 50వ చిత్రానికి 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారా? అనేది కోలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం నెల్సన్, రజనీకాంత్‌తో 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే 'సూర్య 50' కోసం వీరిద్దరూ కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఈ మైలురాయి చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీయాలని ప్లాన్. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశం ఉందని, దీనికి అనిరుధ్ సంగీతం అందిస్తారని టాక్. నెల్సన్ కామెడీ స్టైల్‌కి, సూర్య ఎనర్జీ తోడైతే థియేటర్లలో నవ్వులే నవ్వులని ఫ్యాన్స్ అంచనా. నెల్సన్ ప్రస్తుతం 'జైలర్ 2' ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉన్నారు. దీంతో 'సూర్య 50' సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకా టైమ్ పడుతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. నెల్సన్-సూర్య కాంబో కుదిరితే తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి.

## నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్.. ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?



టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సునయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి.ఇటీవల విడుదలైన కుబేర చిత్రంలో కీలక పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన సునయన, గత ఏడాది నుంచి దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సినీ వర్గాల్లో కూడా వీరి సంబంధంపై చర్చలు జరిగాయి. అంతేకాకుండా కొద్ది నెలల క్రితం ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా తన నిశ్చితార్థాన్ని ప్రకటించినట్లు భావించారు.అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు.అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10వ్ర జశ్రీఖంం', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ' , రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889